ఆదర్శం.. సర్వాయి పాపన్నగౌడ్

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- పలు గ్రామాల్లో పోరాటయోధుడి విగ్రహాల ఆవిష్కరణ

జిల్లావ్యాప్తంగా ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు, అధికారులు పాపన్నగౌడ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పాపన్నగౌడ్ విగ్రహాలు ఆవిష్కరించారు.

– వేములవాడ/బోయినపల్లి/ముస్తాబాద్ /ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/చందుర్తి/ సిరిసిల్ల రూరల్/వేములవాడ రూరల్/ కోనరావుపేట/ గంభీరావుపేట/ వీర్నపల్లి, ఆగస్టు 18

చందుర్తి: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్

● వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనాడు బీసీ బిడ్డ ఎలాంటి అంగబలం, ఆర్థిక బలం లేకున్నా భూస్వాములు, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా.. పేదల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. తర్వాత పట్టణంలోని సుభాష్‌నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ నూత న విగ్రహం, కూడలి సుందరీకరణ పనులను ప్రారంభించారు. అనంతరం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

● బోయినపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు బొంగాని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజనులకు అండగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ జిల్లా సహాయ కార్యదర్శి నాగుల సాంబయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండ కనకయ్య గౌడ్, బండారి మహేందర్‌గౌడ్, మండల కోశాధికారి మెరుపుల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పులి హన్మాండ్లుగౌడ్, నాయకులు నల్లగొండ వేణుగౌడ్, చింతలకోటి మహేశ్‌గౌడ్, మెరుపుల జలేందర్‌గౌడ్, నాగుల వంశీగౌడ్, నేరెళ్ల మునీందర్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, నల్ల గొండ శ్రీనివాస్‌గౌడ్, నల్లగొండ అనిల్‌గౌడ్, మహేశ్‌గౌడ్, పులి లక్ష్మణ్‌గౌడ్, భూమయ్య గౌడ్, ప్రభాకర్‌గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే వెంకటాపూర్, గొల్లపల్లిలో వేడుకలు జరుపుకొన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సంఘం నాయకుడు నాగుల ప్రదీప్, సభ్యులు, తదితరులు ఉన్నారు.

● ఇల్లంతకుంట మండలం కందికట్కూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. గ్రామంలో అందరి సహకారంతో విగ్రహం ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందని గౌడ సంఘం గ్రామాధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్‌గౌడ్ తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచ్ ముత్యం అమర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ దొమ్మాటి కిశోర్‌గౌడ్, బత్తిని విప్లవ్, చెక్కిళ్ల లక్ష్మణ్, సంఘం సభ్యులు ఉన్నారు.

● ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. పాపన్నగౌడ్ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ, గౌడ రాష్ట్ర గౌడ సంఘం నాయకుడు మేర్గు యాదగిరిగౌడ్ పిలుపునిచ్చారు.

● తంగళ్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, పొన్నం లక్ష్మణ్‌గౌడ్, కందుకూరి రామాగౌడ్, బండి సత్తయ్యగౌడ్, మద్దికుంట వెంకట్, సుద్దాల కర్ణాకర్‌గౌడ్, సుద్దాల కొండయ్యగౌడ్, నేరెళ్ల నర్సింగంగౌడ్, కోల బాల మల్లు, కొయ్యడ రమేశ్, గుగ్గిళ్ల ఆంజనేయులుగౌడ్, భరత్‌గౌడ్, రాజుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులో నిర్వహించిన వేడుకల్లో గౌడ సంఘ అధ్యక్షుడు ఏశ పరశురాములు, నాయకులు వంగ చందు, గుగ్గిళ్ల అజయ్‌గౌడ్, వంగ అనిల్, పోచవేని ఎల్లయ్యయాదవ్, సభ్యులు ఉన్నారు.

● వేములవాడ మండలంలోని పలు గ్రామాల్లో సర్వాయిపాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు పిల్లి కనకయ్య, రాజేశం, కత్తి కనకయ్య, తిరుపతి, శ్రీనివాస్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

● చందుర్తి మండలం ఎన్గల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇక్కడ నాయకులు పులి సత్యం, మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, నాయకులు పాల్గొన్నారు.

● కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ గౌడ కులస్తులు అబ్బుసాని శంకర్‌గౌడ్, తీగల రవీందర్‌గౌడ్, దొంతరవేని శ్రీనివాస్, ముప్పం శ్రీనివాస్, బైరగోని నందుగౌడ్, తదితరులు ఉన్నారు.

● గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘ సభ్యులు పాపాగారి వెంకటస్వామిగౌడ్, రాజుగౌడ్, చేరాల వెంకటస్వామిగౌడ్, నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పరశురాములుగౌడ్ ఉన్నారు.

● వీర్నపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, మాజీ సర్పంచ్ పాటి దినకర్, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

పాపన్నగౌడ్ పోరాటస్ఫూర్తి ఆదర్శనీయం

కలెక్టరేట్, ఆగస్టు 18: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శనీయమని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కొనియాడారు. సమీకృత జిల్లా కార్యాలయంలో బీసీ సంక్షేమశాఖ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ జిల్లా గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణగౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ తీగల శ్రావణ్‌గౌడ్, కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్, వంగ అనిల్‌గౌడ్, కార్యవర్గ సభ్యుడు గుమ్ముడి రాజశేఖర్‌గౌడ్, వంగ నరేశ్, గుమ్ముడి సాయి కుమార్‌గౌడ్, సిరిసిల్ల పట్టణ గౌడ సంఘాల అధ్యక్షులు బాలసాని అంజయ్య, పర్కాల అంజయ్య, వికృతి పరశురాం తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్: పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

వేములవాడ రూరల్: కోనాయపల్లిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, నాయకులు

సిరిసిల్ల రూరల్: సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘ నాయకులు

బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ దంపతులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రాఖీ కడుతున్న మున్సిపల్ కౌన్సిలర్ గడ్డం లత

ఆశీర్వదిస్తూ.. ఓదార్చుతూ..

- సిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యటన
- సర్దార్ సర్వాయిపాపన్న జయంతి వేడుకలకు హాజరు
- శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- వివాహ వేడుకలకు హాజరై వధూవరులకు ఆశీర్వాదం

మహాచండీ యాగంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్లటౌన్, ఆగస్టు 18: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించారు. మొదటి బైపాస్ రోడ్డులో గల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకలకు హాజరయ్యారు. సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో గౌరిశంకర్ వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. తర్వాత స్థానిక శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో జరిగిన మహాచండీ యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు రామన్నను ఆశీర్వదించి, పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అక్కడి నుంచి లహరి కల్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో చిన్నారులు కేటీఆర్‌తో సెల్ఫీ దిగేందుకు పోటీపడ్డారు. అనంతరం బీవైనగర్‌లో కౌన్సిలర్ గడ్డం లత-భాస్కర్ మేనకోడలు వివాహం ఇటీవల జరుగగా, వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఇటీవల జరుగగా, వారి ఇంటికెళ్లి చిన్నారిని ఆశీర్వదించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఈదులకంటి రత్నయ్య ఇటీవల మరణించగా, సంజీవయ్యనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తర్వాత వెంకంపేటలో కేడీసీసీబీ డైరెక్టర్ వీరబత్తిన కమలాకర్ తండ్రి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇక్కడ నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, నాయకులు బొల్లి రామ్మోహన్, కుంబాల మల్లారెడ్డి, అందె సుభాష్, బుర్ర నారాయణగౌడ్, కందుకూరి రామాగౌడ్, కొమిరిశెట్టి లక్ష్మణ్, పాపాగారి వెంకటస్వామిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ లత-భాస్కర్ మేనకోడలు దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలుపుతున్న కేటీఆర్

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్నన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అన్నా రామన్న.. ఆ నాటి నవ్వులు ఏవన్నా

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 18: జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి మీడియాతో మాట్లాడేందుకు రామన్న వస్తున్న క్రమంలో అక్కడే ఉన్న కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన ఎగర్ల మల్లేశం 'అన్నా రామన్నా.. ఆనాటి నవ్వులు ఏవన్నా.. నా పింఛన్ వస్తనే లేదన్నా' అంటూ పాట పాడుతూ కేటీఆర్‌ను అడిగాడు. 'నీ పింఛన్ రేవంత్‌రెడ్డి ఎత్తుకుపోయిండు'.. అంటూ కేటీఆర్ చమత్కరించడంతో అక్కడున్నవారంతా నవ్వుకున్నారు.

మల్లేశంతో మాట్లాడుతున్న కేటీఆర్

యువతి బలవన్మరణం

శిరీష (ఫైల్)

వేములవాడ రూరల్, ఆగస్టు 18: వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లికి చెందిన గీస శిరీష(20) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. ఎస్ఐ మారుతి తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు శిరీషను ప్రేమిస్తున్నానంటూ వెంటపడడంతోపాటు వేధించడంతో మనస్తాపం చెందింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందుతాగింది. కుటుంబ సభ్యులు గమనించి వేములవాడలోని ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మృతిచెందింది. శిరీష సోదరుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పోతిరెడ్డిపల్లిలో సగం మందికి కూడా

రుణమాఫీ కాలే..

- గతంలో 68 మందికి.. ప్రస్తుతం 25మందికే మాఫీ
- బ్యాంకుల చుట్టూ రైతుల ప్రదక్షిణ

ముస్తాబాద్: బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 18: రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నప్పటికీ ఓ చిన్న పల్లెటూరులో సగానికి పైగా రైతులకు రుణమాఫీ జరుగక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. మండల కేంద్రానికి 15కిలోమీటర్లు, కామారెడ్డి-కరీంనగర్ ప్రధాన రహదారికి 5కిలోమీటర్ల దూరంలో పోతిరెడ్డిపల్లి ఉన్నది. ఈ గ్రామంలో సుమారు 65మంది రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 68మందికి రుణమాఫీ కాగా, ప్రస్తుతం 25మందికి మాత్రమే రుణమాఫీ అయింది. మిగతా 45మందికి కాలేదు. కానీ కాంగ్రెస్ నాయకులు మాత్రం రుణమాఫీ అయిపోయిందని, సంబురాలు జరుపుకోవడంతో తమకు మాఫీ అవుతుందో.. లేదోనని.. ఆందోళన చెందుతున్నా రు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

ముస్తాబాద్, ఆగస్టు18: ప్రభుత్వం వెంటనే అర్హులందరికీ రుణమాఫీ చే యాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ ప్రకటనలతో ఊదరగొట్టిన ప్రభుత్వం చేతల్లో మాత్రం తుస్సుమనిపించిందని మండిపడ్డారు. తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకొన్నదని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో సగం మందికీ రుణమాఫీ కాలేదని.. రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ నానా అవస్తలు పడుతున్నారని తెలిపారు. అభివృద్ధి ప్రదాత రామన్న దిష్టిబొమ్మలను దహనం చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు గాండ్ల సుమతి, నల్ల నర్సయ్య, నాయకులు చెవుల మల్లేశం, గుర్రాల రమేశ్‌రెడ్డి, మెంగని మనోహర్, యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు ఎండి నవాజ్, కంచం నర్సింహులు, కేటీఆర్ సేన మండలాధ్యక్షుడు దిలీప్, బాలయ్య, సుంచు సుధాకర్, కనకరాజు వెంకటేశ్, రామచంద్రం, ప్రశాంత్, గుణశేఖర్, భాను ఉన్నారు.

కార్మిక క్షేత్రం జలమయం

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల కార్మిక క్షేత్రం జలమయమైంది. వర్షం కురిసింది అరగంటే అయినా దంచికొట్టింది. ఆదివారం రాత్రి 9గంటల నుంచి 9.30వరకు భారీ వర్షంతో పట్టణంలోని పలువార్డులో మోకాలు లోతు నీళ్లు రావడంతో జనజీవనం స్తంభించి పోయింది. నేతన్నచౌక్, సుభాష్‌నగర్, కూరగాయల మార్కెట్, సంజీవయ్యనగర్, మెయిన్ బజార్, కుమార్‌గల్లీలను వర్షపు నీరు దిగ్బంధం చేసింది. నేతన్న చౌక్ నుంచి పాతపెట్రోలు బంక్ వరకు రోడ్లన్నీ నీటితో నిలిచిపోయాయి. సంజీవయ్యనగర్ వెళ్లే దారి పూర్తిగా నీటితో మూసుకుపోయింది. చాలా ఇండ్ల లోకి నీరు చేరడంతో బకీట్లతో ఎత్తిపోసుకున్నారు. పొద్దంతా భరించలేని ఉక్కపోతతో ఉన్న ప్రజలకు రాత్రి కురిసిన వర్షం కాస్త ఉపశమనం కలిగించింది.

జీపీలుగా మార్చాల్సిందే

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 18: సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనమైన ఏడు గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా మార్చాలంటూ విలీన గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ మేరకు ఆదివారం వారు మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో గ్రామస్తులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు గ్రామ పంచాయతీలుగా చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఐక్య వేదిక నాయకులు, చంద్రంపేట గ్రామస్తులు ఉన్నారు.

చంద్రంపేటలో ఆందోళన చేస్తున్న విలీన గ్రామాల ఐక్య వేదిక నాయకులు, కౌన్సిలర్లు

వివాహ వేడుకకు హాజరు

వేములవాడ, ఆగస్టు 18: పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్‌లో వేములవాడ రూరల్ మండల మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్ కూతురు హైమావతి-శృజన్ యాదవ్‌తో వివాహం జరిగింది. ఈ వేడుకకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, నేతలు వికాస్‌రావు, సుగుణాకర్‌రావు, రామకృష్ణ, మహేశ్, బాలరాజు హాజరయ్యారు.

ముగిసిన మహా చండీయాగం

సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 18: శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో నిర్వహించిన మహా చండీయాగం ముగిసింది. నాలుగో రోజు ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం చేశారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మండల సత్యం, గాజుల బాలయ్య, మోర రవి, అన్నల్‌దాస్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

చండీయాగంలో బండి సంజయ్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 18: జిల్లా కేంద్రంలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన మహా చండీయాగం కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పండితులు మంత్రిని ఆశీర్వదించారు. అనంతరం స్థానిక వేంకటేశ్వర ఆలయం ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రమాదేవి జ్యువెలరీ షో రూమ్‌ను ప్రారంభించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు నాగుల శ్రీనివాస్, అన్నల్‌దాస్ వేణు, తదితరులు ఉన్నారు.

గంజాయి రవాణాపై ఉక్కుపాదం

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, ఆగస్టు18: జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. జిల్లా లో గడిచిన రెండు రోజుల్లో గంజాయి కిట్ల సాయంతో యూరిన్ టెస్టులతో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒల్లెపు వంశీ, భీంరాజ్, కొనరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గాజులవేణి అరుణ్, అజ్మీరా వికాస్, తంగళపల్లిలో లింగం సాయి, గంగాధర సాగను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద నుంచి 600గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయికి సంబంధించిన సమాచారం కోసం డయల్ 100 లేదా 87126-56392 నంబర్‌కి గానీ కాల్ చేయాలన్నారు.

కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట, ఆగస్టు 18: అనంతగిరి శివారులోని అన్నపూర్ణ ప్రాజెక్టుకు ఆదివారం బహుబలి మోటార్ల ద్వారా 6,440 క్యూసెక్కుల కాళేశ్వరం జలాలల ఎత్తిపోతలు కొనసాగుతున్నట్టు ఏఈ సమరసేన తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర ప్రాజెక్టు (మిడ్ మానేరు) నుంచి గ్రావిటి కెనాల్ ద్వారా తిప్పాపూర్ పంప్‌హౌస్‌లోకి గోదావరి జలాలు రాగా, బహుబలి మోటార్ల ద్వారా అన్నపూర్ణలోకి ఎత్తిపోస్తున్నారు. ప్రాజెక్టులో 1.25 టీఎంసీలు నిల్వ ఉండగా, సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్‌కు గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు.

ప్రాజెక్టులోకి నీటిని ఎత్తిపోస్తున్న బహుబలి మోటార్లు

ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, ఆగస్టు 18: పట్టణంలని తన నివాసంలో ఓపెన్ స్కూల్‌కు సంబంధించిన పోస్టర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ఆవిష్కరించారు. ఆగిన విద్యను కొనసాగించేందుకు ఓపెన్ స్కూల్ అవకాశం కల్పిస్తున్నదని, రెగ్యులర్ వారితో సమానంగా సర్టిఫికెట్లు వస్తాయని తెలిపారు. ఇక్కడ సీనియర్ అడ్వకేట్ దేవేందర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మహేశ్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం।।లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం।।లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజి